ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 02ND JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 273 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 02 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 273 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

### స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి

న్యూఢిల్లీ,జనవరి1 నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.



## సందడిగా మారిన లోక్‌భవన్

• గవర్నర్‌కు సిఎం, మంత్రుల శుభాకాంక్షలు



హైదరాబాద్,జనవరి1 (అక్షరం న్యూస్)

న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్చం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.

మిగతా 2వ పేజిలో..

## రాజకీయ మనుగడ కోసం

# జలవివాదం

- వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ
- ఇరు రాష్ట్రాల మధ్య ఎచిచ్చు పెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు
- కెసిఆర్, హరీష్ రావుల సంతకాలు బయటపెడతా
- కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతారు
- తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు
- అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి
- 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- మీడియాతో సిఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి



హైదరాబాద్,జనవరి1 (అక్షరం న్యూస్) పాలమూరు సహా అనేక విషయాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్

మిగతా 2వ పేజిలో..

## అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

• బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,జనవరి1(అక్షరం న్యూస్)

నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా అన్నారు. మేడిగడ్డ ఎలా

మిగతా 2వ పేజిలో..

## పాలమూరుపై కేసీఆర్, హరీశ్ అబద్ధాలు

- 80 వేల కోట్లలో 27 వేల కోట్లు ఖర్చు చేస్తే 90% పనులు అయినట్లా?
- రాష్ట్ర ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెట్టారు
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 1(అక్షరం న్యూస్)

పాలమూరు-రంగారెడ్డిపై కేసీఆర్, హరీశ్‌లు అవాస్తవాలు చెబుతున్నారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేసినట్లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. గురువారం ఆయన ప్రజాభవన్‌లో క ృషా?, గోదావరి జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలపై బీఆర్ఎస్ నేతలు చెబుతున్నవన్నీ పూర్తిగా అబద్ధాలే అన్నారు. 10.6.2015న రూ.35 వేల కోట్ల నిర్మాణ

మిగతా 2వ పేజిలో..

## భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయలు ధరలు



న్యూఢిల్లీ,జనవరి1(అక్షరం న్యూస్)

విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించా యి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ

మిగతా 2వ పేజిలో..




## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన పొన్నం

యాదాద్రి భువనగిరి,జనవరి1 రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు- 2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు,

మిగతా 2వ పేజిలో..

## కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

- చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా
- కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం



నెల్లూరు,జనవరి1(అక్షరం న్యూస్)

కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం

మిగతా 2వ పేజిలో..

## న్యూయార్క్ సిటీ మేయర్‌గా మామ్‌దానీ ప్రమాణం

న్యూయార్క్,జనవరి1(అక్షరం న్యూస్)

అమెరికాలోని న్యూయార్క్ సిటీ మేయర్‌గా జోహ్రాన్ మామ్‌దానీ బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. చరిత్రాత్మకమైన మన్‌హట్టన్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. ఖురాన్ గ్రంథంపై చేయి వేసి ఆయన ప్రమాణం చేశారు. మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేపట్టడాన్ని గౌరవంగా, జీవితకాల అవకాశంగా భావిస్తున్నట్లు మామ్‌దానీ తెలిపారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటా జేమ్స్ ప్రమాణం చేయించారు. న్యూయార్క్ సిటీకి తొలి ముస్లిం మేయర్‌గా మామ్‌దానీ నిలిచారు. ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్

మిగతా 2వ పేజిలో..

## న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

### హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి

హైదరాబాద్,జనవరి1 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరుపుకున్నారు. పబ్బులు, క్లబ్బులు, ఫామ్ హౌస్, రిసార్ట్స్ కొంతమంది సొంత రూముల్లో న్యూ ఇయర్ సంబరాలు చేసుకున్నారు. కొత్త ఏడాదిలో కొన్నిచోట్ల విషాదాలు చోటు చేసుకున్నాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా బిర్యాని తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్‌లో జరిగింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా 17 మంది మద్యం సేవించి చిల్

మిగతా 2వ పేజిలో..

# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది. బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జల వివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్దాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు' అని సీఎం విమర్శించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమిషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు.

ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమిషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు.

నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ట్టటెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

## కొత్త సంవత్సరం రోజే అబద్దాలతో షురూ

### హరీష్, కెటిఆర్‌పై ఎంపి చామల మండిపాటు

హైదరాబాద్,జనవరి1 నూతన సంవత్సరం తొలి రోజునే కేటీఆర్ గోబెల్స్ ప్రచారాన్ని మొదలు పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఓవైపు హరీష్ రావు.. మరోవైపు కేటీఆర్ కలిసి కాంగ్రెస ప్రభుత్వం, ప్రజా పాలనపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు.. కృష్ణా, గోదావరి నదీ జలాలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని.. కేటీఆర్ వచ్చి రైతులకు యూరియా సరఫరాపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై వాస్తవాలు మాట్లాడాలని.. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించి గుండు సున్నా తెచ్చుకుందని ఎద్దేవా చేశారు ఎంపీ చామల. రైతులకు యూరియా కోసం ధర్నాలు చేశామని.. కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడి యూరియా తెప్పించామన్నారు ఎంపీ చామల. 2024-2025 సంవత్సరానికి వానాకాలం పంటకు 9.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తెప్పించామన్నారు. యాసంగికి 10.41 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తీసుకువచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఈ స్థాయిలో ఎప్పుడూ యూరియా తేలేదన్నారు. 2025-2026 వానాకాలం పంటకు 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చామని.. యూరియాను తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా ఫెయిల్ కాలేదన్నారు ఎంపీ. లెక్కలు ప్రజలు తెలుసుకోలేరని కేటీఆర్ జనవరి 1వ తేదీ నుంచే అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ తప్పుడు సమాచారంతో, తప్పుడు మాటలతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టొద్దన్నారు.

## అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

➢ మొదటి పేజీ తరువాయి

పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.

## పాలమూరుపై కేసీఆర్, హరీశ్ అబద్ధాలు

➢ మొదటి పేజీ తరువాయి

అంచనా వ్యయంతో పాలమూరు-రంగారెడ్డికి పరిపాలన అనుమతి ఇచ్చారని చెప్పారు. రూ.35 వేల కోట్ల అంచనాల్లో డిస్ట్రిబ్యూటరీలు లేవని.. అవి కూడా కలిపితే నిర్మాణ అంచనా వ్యయం రూ.80 వేల కోట్లు దాటుతుందని తెలిపారు. అంటే రూ.80 వేల కోట్లలో రూ.27 వేల కోట్ల పనులు చేస్తే.. 90 శాతం పనులు పూర్తయినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జీవో ఇచ్చిన ఏడేళ్ల తర్వాత 13.9.2022లో డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘాని (సీడబ్ల్యూసీ)కి సమర్పించారన్నారు. డీపీఆర్ సమర్పించిన రోజు ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ..55 వేల కోట్లుగా చూపించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ వాళ్లు దిగిపోయే నాటికి రూ.27 వేల కోట్లు ఖర్చుపెట్టినా ఒక్క ఎకరా ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో రూ.7 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. వాళ్లు వదిలిపెట్టి వెళ్లిన బకాయిలు కూడా కడుతున్నామన్నారు. తెలంగాణ నదీ జలాలకు మరణశాసనం రాసిందే బీఆర్ఎస్ అని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌తో అలయ్‌బలయ్ చేసుకొని, చేపల పులుసు తిని.. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం పాలమూరు-రంగారెడ్డిసామర్థ్యాన్నిరోజుకుఒక్కటీఎంసీకితగ్గించారని ఆక్షేపించారు.

## కొత్త ఆశలతో..కొత్త ఏడాదిలోకి ప్రవేశం

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముర్ము, మోడీ

న్యూఢిల్లీ,జనవరి1పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలైమన, సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నట్లు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నట్లు -ప్రధాని మోదీ వెల్డించారు. అలాగే పలువురు కేంద్రమంత్రులు తమ సందేశాన్ని తెలిపారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

➢ మొదటి పేజీ తరువాయి

అయ్యారు. బిర్యానీ తిన్న పాండు(53) అస్వస్థతకు గురై చనిపోయాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వాళ్లందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులను తనిఖీలు చేశారు. ఈ క్రమంలోనే నార్సింగ్‌లో డ్రగ్స్‌తో ఇద్దరు యువకులు పట్టుబడ్డారు. రాజమండ్రికి చెందిన శ్రీనివాస్ కళ్యాణ్, గోవాకు చెందిన విజయ్ డ్రగ్స్ తీసుకున్నారని,వారిని టెస్ట్ చేయగా పాజిటీవ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయలు ధరలు

➢ మొదటి పేజీ తరువాయి

తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్‌దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్‌లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.

## రూ.5కే మినరల్ వాటర్ బాటిల్

- కొత్త సంవత్సర వేళ మహిళా సర్పంచ్ కానుక
- ఇచ్చిన హామీని నెరవేర్చే యత్నం

రాజన్నసిరిసిల్ల,జనవరి1 పంచాయితీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఓ మహిళా సర్పంచ్ నెరవేర్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో ప్రతి ఇంటికి రూ.5 కే మినరల్ వాటర్ అందించేందుకు సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి శ్రీకారం చుట్టారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తాను గెలిస్తే ప్రతి ఇంటికి మినరల్ వాటర్ ను రూ.5 కే అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు నూతన సంవత్సర పురస్కరించుకొని గురువారం రూ.5 లకే మినరల్ వాటర్ సరఫరాను గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. గ్రామంలోని ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడితో మాట్లాడి రూ.5 కే మినరల్ వాటర్ బబుల్ అందించేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. మినరల్ వాటర్ బాబుల్ కి రూ.10 కి అందిస్తుండగా, ఇందులో సర్పంచ్ జ్యోతి రూ.5 లను నిర్వాహకుడికి చెల్లిస్తారు . తన పదవి ముగిసేవరకు రూ.5 కే మినరల్ వాటర్ అందిస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు సద్వినియోగం

చేసుకోవాలని కోరారు. గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇప్పటికే గ్రామంలో ఎవరైనా మృతి చెందిన అంత్యక్రియలకు రూ. 5వేలు అందిస్తుండగా, నూతన సంవత్సరం వేల రూమ్ 5 కే ప్రతి ఇంటికి మినరల్ వాటర్ సరఫరా ప్రారంభించడంతో గ్రామంలో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణపురం శ్రీనివాస్ ,మేడుదుల ఎల్లవ్వ, పలుమారి లింగవ్వ , గణపురం తేజ , మందాటి తిరుపతి , సౌండవేని లచ్చయ్య , ఆత్మకూరు ముత్తయ్య , ఆత్మకూరు కరుణాకర్ , ఆత్మకూరు శ్రీనివాస్ , జీల చిన్న ఎల్లయ్య, మహిళలు ఉన్నారు.

## న్యూయార్క్ సిటీ మేయర్‌గా మామ్‌దానీ ప్రమాణం

➢ మొదటి పేజీ తరువాయి

వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడం గమనార్హం. భారతీయ మూలాలు ఉన్న మామ్‌దానీ ఆఫ్రికాలో జన్మించారు. న్యూయార్క్ సిటీకి మేయర్‌గా అతిపిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశారు. మామ్‌దానీ వయసు 34 ఏళ్లు. ఫ్రీ చైల్డ్‌కేర్, ఫ్రీ బస్సులు లాంటి ఎన్నికల హామీలు చేశారాయన. ఉగాండా రాజధాని కంపాలాలో మామ్‌దానీ జన్మించారు. ఫిల్మ్‌మేకర్ మీరా నాయర్, మహమూబ్ మామ్‌దానీ దంపతులకు ఆయన పుట్టారు. జోహ్రాన్ ఏడేళ్ల వయసు ఉన్నప్పుడు కుటుంబం న్యూయార్క్‌కు వలస వెళ్లింది. 2018లో అమెరికా పౌరుడిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరపున రాజకీయ ప్రచారం నిర్వహించారు. జోహ్రాన్ భార్య రమా దువానీ.

## కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

➢ మొదటి పేజీ తరువాయి

బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం - 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారన్ని ÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

## నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

➢ మొదటి పేజీ తరువాయి

అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్‌లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ

శ్రీశైలం,జనవరి1 శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

## అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం.. జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి

జనగామ,జనవరి1 ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మృతి చెందారు. కొత్త ఏడాది రోజున జర్మనీ లో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవా అవార్డులు




పెద్దపల్లి ప్రతినిధి జనవరి 1 అక్షరం న్యూస్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని విభాగాల సిబ్బందికి ప్రతినెల వారి పనితీరు ఆధారంగా ఉత్తమ సేవా అవార్డులు అందజేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి నెలకు గాను నవజాత శిశు సంరక్షణ విభాగంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ శ్రీమతి ప్రశాంతి, అత్యవసర చికిత్స విభాగంలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్ శ్రీమతి కళ్యాణిలను ఉత్తమ సేవా అవార్డులకు ఎంపిక చేశారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ విభాగం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 500 మంది నవజాత శిశువులకు విజయవంతంగా చికిత్స అందించారని అధికారులు తెలిపారు. ఈ విభాగంలో పనిచేస్తున్న శ్రీమతి ప్రశాంతి నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు తనతో పనిచేస్తున్న ఇతర నర్సులకు అవసరమైన శిక్షణను కూడా అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆమెకు కరీంనగర్‌లోని నవజాత శిశు సంరక్షణ విభాగంలో పని చేసిన అనుభవం ఉంది. అదేవిధంగా అత్యవసర చికిత్స విభాగంలో స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కళ్యాణి, ఎవరూ తోడు లేని రోగులను ఎంతో శ్రద్ధతో, మానవతా ద ృక్పథంతో చూసుకుంటూ సేవలందిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి అధికారి డా. కె. శ్రీధర్, వైద్యాధికారి డా. విజయ్ కుమార్, నర్సింగ్ విభాగాధిపతి జమునతో పాటు ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల, జనవరి – 01(అక్షరం న్యూస్):

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి వాహనదారుల వరకూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, ఏ ఎంవీఐలు రజనీదేవి, ప ృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ మహేష్ గీతే



రాజన్న సిరిసిల్ల, జనవరి -1 (అక్షరం న్యూస్ ):

జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్అ

దికారులకు, సిబ్బందికి,మీడియా మిత్రులకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ%ొా%2026 నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు క ృషి చేస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు మరింత చేరువగా ఉండి, ప్రజలతో సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు మరియు పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తూ, జిల్లాను శాంతియుతంగా నిలబెట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం క ృషి చేస్తుందని తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో , ఆనందంగా ఉండాలని కోరుకుంటూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్





మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 1/అక్షరం న్యూస్ :

–తాళ్ల పూసపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య–సురాంభ ల కుమార్తె రాజేశ్వరి–నరేష్ దంపతుల కుమార్తె ఆద్య–నయన గౌడ్ ల పల పుష్పాలంకరణ వేడుక గురువారం జరిగాయి. తాళ్ల పూస పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య తన మనవరాలి పుష్పాలంకరణ వేడుకకు హాజరవ్వాలని గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను ఆహ్వానించగా గురువారం జరిగిన పుష్పాలంకరణ వేడుకలో హాజరై చిన్నారి ఆద్య–నయన లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారితో పాటు కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ వేడుక కార్యక్రమంలో రాచర్ల రాములు, పెట్టేరు వెంకన్న, బోయిని ఉప్పలయ్య, అల్లాడి వెంకన్న, బత్తుల రమేష్, బండి అశోక్, జంపాల భాస్కర్, వల్లాల శ్రవణ్, బండారు ప్రభాకర్, నరేటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బగార బువ్వ కోడికూర బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 1/అక్షరం న్యూస్ :–

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో షాప్ యజమాని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు పని కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బగార బువ్వ కోడికూర మీల్స్ అండ్ కర్రీస్ షాప్ ప్రారంభోత్సవం గురువారం జరగగా ఈ ప్రారంభోత్సవ వేడుకలో గోపా డివిజన్ అధ్యక్షులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాణ్యమైన భోజనంతోపాటు క్వాలిటీ మైంటైన్ చేయాలని యజమానికి సూచించారు. కేసముద్రం మండల ప్రజలందరూ బగార బువ్వ కోడికూర షాప్ కు వచ్చి రుచి చూసి పోవాలన్నారు

## ఒకేరోజు తండ్రి కొడుకు మృతి

**నూతన సంవత్సరం రోజు గ్రామంలో విషాద ఛాయలు**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో కొత్త సంవత్సరం రోజే తండ్రి–కొడుకు మ ృతి నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించాల్సిన వేళ చోటుచేసుకున్న విషాద ఘటన గ్రామ ప్రజల హ ృదయాలను కలిచివేసింది. ఒకే రోజు తండ్రి, కొడుకు మ ృతి చెందడంతో ఆ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించాల్సిన వేళ, రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన గ్రామ ప్రజల హ ృదయాలను కలిచివేసింది. ఒకే రోజు తండ్రి, కొడుకు మ ృతి చెందడంతో ఆ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎరుకల రాజేశం (56) గత కొన్ని నెలలుగా పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబ సభ్యుల సంరక్షణలో ఇంటివద్దే చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచాడు. రాజేశం మ ృతి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచివేసింది. ఇదే సమయంలో ఆ కుటుంబాన్ని మరో పెద్ద విషాదం వెంటాడింది. రాజేశం రెండో కుమారుడు ఎరుకుల శ్రీకాంత్ (37) బుధవారం రాత్రి ఛాతీలో తీవ్రమైన నొప్పితో అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన అతడిని గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా అక్కడ శ్రీకాంత్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తెల్లవారుజామున మ ృతి చెందాడు. శ్రీకాంత్‌కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి మ ృతిని తేరుకునేలోపే కొడుకు మరణవార్త కుటుంబాన్ని పూర్తిగా కుంగదీసింది. ఒకే ఇంట్లో ఒకే రోజున రెండు చావులు సంభవించడంతో ఆ ఇంట్లో రోధనలు మిన్నంటాయి. కొత్త సంవత్సరం రోజున ఈ దుర్ఘటన జరగడంతో నాగేపల్లి గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆ కుటుంబాన్ని పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. 'ఇలాంటి ఘటన ఎప్పుడూ చూడలేదని, మాటలకు అందని బాధ' అంటూ పలువురు కన్నీరు మున్నీరయ్యారు. ఆనందం, ఆశలతో మొదలవాల్సిన నూతన సంవత్సరం నాగేపల్లిలో మాత్రం తండ్రి–కొడుకు మరణంతో విషాదంగా ప్రారంభమైంది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జియం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 01 అక్షరం న్యూస్:

గురువారం నూతన సంవత్సరం సందర్భంగా జీఎం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కేక్ ను కట్ చేసి జీఎం కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళి క ృష?, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, యాదయ్య, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, శంకర్, సుదర్శనం, సురేఖ, రాజేశ్వరి, శ్యామల, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఘంటా సంజీవరెడ్డి



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 1/అక్షరం న్యూస్ :–

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి ని గురువారం సచివాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం ఇచ్చి మీరు ఆ య ు ు రా రో గ్యా ల తో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి కోరుకున్నారు.

## విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 1 /అక్షరం న్యూస్:–కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల డబ్ల్యూ టి ఎల్ ఎం చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నామని ఆ సంస్థ అధ్యక్షులు మహబూబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి అన్నారు.

చర్చికి వచ్చిన భక్తులందరూ ఏసుప్రభువుకు క ృతజ్ఞత మరియు నూతన సంవత్సర గీతాలను ఆలపించగా చిన్నపిల్లలు న ృత్యాలు చేసారన్నారు. గత సంవత్సరం అంతా దేవుని దయను బట్టి కాపాడబడి మరొక నూతన సంవత్సరములు ప్రవేశించినందుకు మానవుల రక్షకుడైన ఏసుక్రీస్తు వారికి క ృతజ్ఞతలు తెలియజేసి ఆయనను భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. భక్తులందరూ ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుని, ఈ సంవత్సరమంతా అందరూ సుఖశాంతులతో, సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని చర్చిలో దేవునికి ప్రార్థన చేశారు. భక్తులందరూ నూతన సంవత్సర వాగ్దానాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ పిల్లి మత్తయి మరియు సంఘ సభ్యులు చేతి సతీష్ ,సంతోష్, దాసరి ప్రశాంత్, పూస లక్ష్మయ్య, ఏకాంబరం, పూస అంజయ్య, కిరణ్ కుమార్, పవన్, పిల్లి రాము, పెద్దపల్లి సతీష్, క్రాంతి, పెరుమాండ్ల యాకయ్య, వరిపెల్లి దయాకర్, పూస వెంకటేశ్వర్లు, సందిరి ఈశ్వర్ , పిల్లి భరత్ భూషణ్, మహిత , సరిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ


**మండల అధ్యక్షుడు సంక పెల్లి శ్రీనివాస్ రెడ్డి**

మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 1/అక్షరం న్యూస్ :–పట్టణంలోని జై కిసాన్ రైతు పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి మార్కెటింగ్ సంఘం లిమిటెడ్. సంఘ భవనంలో గురువారం, 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల అధ్యక్షుడు సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మూల భూలోక రెడ్డి, ప్రధాన కార్యదర్శి గండి శ్రీనివాస్, కోశాధికారి కొమ్మాన్ మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సట్ల శ్రీనివాస్, కర్ర రాంరెడ్డి, బొబ్బిలి మహేందర్ రెడ్డి, కాంతల వెంకటరెడ్డి, సింగపూర్ అనిల్, కంటం స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం కార్యకలాపాలు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు.



# ఘనంగా ఊరూరా నూతన సంవత్సర వేడుకలు

**ఆలయాల్లో భక్తుల సందడి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి - 01(అక్షరం న్యూస్ )
కాల చక్రంలో మరో ఏడాది కనుమరుగైంది. గత యేడాది మిగిల్చిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నూతన సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు. బుధవారం సాయంత్రం నుంచే విందులు, సంబరాలు ప్రారంభమయ్యాయి. మద్యం, మాంసం, కేక్‌లు, కూల్ కేక్‌లు, రంగవల్లుల, కూల్‌డ్రింక్‌లు, రకరకాల రంగులు విక్రయాలు జోరుగా సాగాయి. ఆయా కూడళ్ళ దగ్గర, స్వీట్ హౌజ్, ఇతర దుకాణాల వద్ద కేక్‌లు విక్రయించారు. నూతన సంవత్సరం 2026కు స్వాగతం పలుకుతూ బుధవారం రాత్రి 12 గంటలకు సంబరాలు అంబరాన్నంటాయి.కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో ప్రజలు బుధవారం, ఉదయం నుంచే పెద్ద మొత్తంలో కేకులు కొనుగోలు చేశారు.రాత్రి 9గంటల నుంచే.స్థానిక ఎస్ ఐ గణేష్ ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ లు నిర్వహించారు.గురువారం నూతన సంవత్సరం సందర్భంగా మహిళలు ఇంటిముందు రంగు రంగుల ముగ్గులు వేశారు.ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.. గురు వారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకున్నారు

# నూతన కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-01(అక్షరం న్యూస్)
ముస్తాబాద్ మండల కేంద్రం లోని శ్రీ విశ్వేశ్వర వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో గురువారం విశ్వబ్రాహ్మణులు గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు ఓరగంటి తిరుపతి, మండల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘ అధ్యక్షులు నర్మల సద్గుణ చారి, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ చైర్మన్ ఒరగంటి తిరుపతి ల ఆధ్వర్యంలో గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా: ఒరగంటి బ్రహ్మచారి
ఉపాధ్యక్షులు గా మాజోజు లక్ష్మీరాజం ప్రధాన కార్యదర్శి గా కోడి ముంజ శ్రీనివాస్
సహ కార్యదర్శిగా ఓరగంటి శివప్రసాద్ కోశాధికారి గా నర్మల సద్గుణ చారి సహాయ కార్యదర్శిగా పొన్నగంటి శ్రీకాంత్ చారి లను ఎన్నుకొని వారికీ శుభాకాంక్షలు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
జనవరి 1, 2026 నూతన సంవత్సర సందర్భంగా ఈరోజు ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి డివిజన్ లో కేకులు కట్ చేస్తూ వ్యాపారస్తులకు, విద్యార్థులకు, యువకులకు, మహిళలకు, మేధావులకు, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక 39 వ డివిజన్ శివాజీ నగర్ రీగల్ సుమార్ట్ వద్ద కేక్ కట్ చేసి అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకువస్తూ ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ 1000 కోట్లతో అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వారికి ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని క ృపతో అన్ని అభివ ృద్ధి పనులు పూర్తి చేస్తారని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, ఉమా సాంబమూర్తి, చుక్కల శ్రీనివాస్, సౌమ్య రైస్ డిపో శ్రీనివాస్, యాకూబ్, శివ, విజయ్, గుడి కందుల రవి , సమ్మెట స్వప్న, రమేష్, తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జనవరి 01:
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేకు కొనేందుకు వెళ్తున్న మండలంలోని శ్రీమ న్నారయణపురం గ్రామానికి చెందిన పరికిబండ రాజ్ కు మార్(14) అనే బాలుడిని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబలించిన సంఘటన నిడిగొండ వద్ద వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని శ్రీమన్నారయణపురం గ్రామానికి చెందిన పరికిబండ రమ్య-గోపాల్ దంపతుల ఇద్దరు కుమారులు పరికిబండ రంజిత్ కుమార్, పరికిబండ రాజ్ కుమార్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేకు కొనేం దుకు గ్రామం నుండి నిడిగొండ వరకు సుమారు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చి నిడిగొండ జాతీయ రహదారిపై యూ-టర్న్ వద్ద రఘునాదపల్లికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనాలను లిఫ్ట్ అడుగుతున్న క్రమంలో జనగామ నుండి హన్మకొండ వైపు వెళ్లే రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటారు సైకిల్ అతి వేగంగా వచ్చి రోడ్డు పక్కన నిలబడి లిఫ్ట్ అడుతున్న రాజ్ కుమార్ బలంగా ఢీ-కొట్టింది. ఘటనలో తీవ్ర గాయాలైన రాజకుమార్ ను 108లో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మ ృతి చెందాడు. మ ృతుని తల్లి రమ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

# ఎన్టిపిసి స్పందనలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లోని అధికారుల స్పందన క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. రంగురంగుల అలంకరణలు, సంగీత కార్యక్రమాలు, పరస్పర శుభాకాంక్షలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.
ఈ కార్యక్రమంలో ఈడీ చందన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమంత దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రేఖా సమంత మాట్లాడుతూ, నూతన సంవత్సరం అందరికీ ఆనందం, ఆరోగ్యం, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేంద్ర కుమార్ ఉద్యోగుల ఐక్యత, సమిష్టి క ృషితో సంస్థ మరింత ముందుకు సాగాలని అన్నారు.స్పందన క్లబ్ కార్యదర్శి డాక్టర్ సోని మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు ఉద్యోగులు, మహిళలు, యువత మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషాశేరిలింగంపల్లి ప్రతినిధి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని నూతన వరవడికి శ్రీకారం చుట్టాలని షేక్ చాంద్ పాషా తెలిపారు.

# నూతన ఎంపీడీవో కు సన్మానం చేసిన సర్పంచ్ సతీష్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 01(అక్షరం న్యూస్)
నూతనంగా ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన అనిల్ రెడ్డి నీ మరియు తహసిల్దార్ ది రాజ్ కుమార్ ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించిన ఓదెల గ్రామ నూతన సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ఆ సందర్భంగా సతీష్ కనిగిరి మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి తనవంతు క ృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ తోపాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి మాజీ ఎమ్మెల్యే



ఓదెల/ పెద్దపల్లి జనవరి 01
(అక్షరం న్యూస్) ఓదెల మండల బిఆర్ఎస్ . యువజన అధ్యక్షుడు మ్యాడ గొని శ్రీకాంత్ గౌడ్మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారుఅనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన శుభాకాంక్షలు తెలుపుతూ మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు క ృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో.బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మద్దెల శ్రీనివాస్, బినవేణి పర్శరాములు,గడ్డం శ్యామ్,కర్నాకంటి అంజన్ రెడ్డి రాసాల అశోక్,సూత్రాల శ్రవణ్, ఎల్కపల్లి జీవన్ తదితరులు పాల్గొన్నారు

# అంజనాపురం ఎ ఎఫ్ ఎ మ్ చర్చిలో

**క్యాలెండర్ ఆవిష్కరించిన యువ నాయకుడు కేతినేని.సందీప్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 /తల్లాడ (అక్షరం న్యూస్)
తల్లాడ మండలం అంజ నాపురం గ్రామంలో కలిగిన ఎ ఎఫ్ ఎ మ్ చర్చి లో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం యూత్ నాయకులు కేతినేని సందీప్ చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ ముందు ముందు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ మరింత బలోపేతం అయ్యేవిధంగా క ృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గోపి, అఖిల్, బంటి ,అనిల్, చందు, ఉపేందర్ ,క ృష? తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సాధన దిశగా అడుగులు వేయాలి

**(సుప్రసిద్ధ దర్శక, నిర్మాతలు ఎస్.వి. కృషా?రెడ్డి,కె.అచ్చిరెడ్డి)**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)
తల్లాడ: సరికొత్త సంకల్ప సాధన దిశగా కొత్త సంవత్సరంలో అడుగులు వేయాలని సుప్రసిద్ధ సినీ దర్శక, నిర్మాతలు ఎస్వీ క ృషా?రెడ్డి, కె.అచ్చిరెడ్డి ఆకాంక్షించారు. తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్క ృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను గురువారం ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుతో కలిసి వారు ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఎప్పుడైనా గడిచిన కాలం అనుభవాలతో భవిష్యత్తులోకి అడిగిడుతుందని, కాలం మును ముందుకే నడుస్తుందన్నారు .కాలంతో పాటు కదలడం మానవ లక్షణమని,చైతన్య సాకారమైన కాల పరిణామాలకు అనుగుణంగా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని వారు హితవుపలికారు. ప్రతి ఒక్కరి జీవితంలో మంచి మార్పుకు నూతన సంవత్సరం నాంది పలకాలని వారు కోరారు. చలనచిత్రరంగంలో దర్శక దిగ్గజం, బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక సేవస్ఫూర్తి ప్రదాతలైన దర్శకరత్న దాసరి నారాయణరావు- పద్మ దంపతుల స్మారకార్థం దాసరి పద్మ స్మారక యువజన సాంస్క ృతిక సమాఖ్యను స్థాపించి గుమ్మా నరేష్ చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, గుడా రామక ృష?, అడపాల వెంకటేశ్వరావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్క ృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, సమన్వయకర్త దుగ్గిదేవర అజయ్ కుమార్, కార్యదర్శి తిగుళ్ళనరసింహారావు, రాయల శ్రీనివాసరావు (చంటి), కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)
హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా డాక్టర్ తుమ్మల యుగంధర్ కి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

# బగరా బువ్వ కొడికుర హెూటల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 1/అక్షరం న్యూస్ :–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఫ్లైఓవర్ రోడ్ లో యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు బానోత్ కోదండ పని నూతనంగా ఏర్పాటు చేసుకున బాగారా బువ్వ కొడికుర హెూటల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ రావుల మురళి,బండారు దయాకర్, పిసిసి మెంబర్ దస్రు నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు,అయిబ్ ఖాన్,ఎండి తాజోద్దీన్,నగనబోయిన వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,బాలు నాయక్, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు,తోట అఖిల్ కుమార్, పాల ముకేష్,భుక్య అరుణ్,బానోత్ వెంకన్న,ఎండి సమీర్,కాత్రేవుల హరి క ృష?,బానోత్ అభిషేక్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ నూతన పాలకవర్గానికి సన్మానం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 01: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గంను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం శాలువాలు, షీల్డులతో ఘనంగా సన్మానించారు. అనంతరం అంబేద్కర్ యు వజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షుడిగా శాగ అరుణ్, ప్రధాన కార్యదర్శిగా జంగారగని బాలక ృష? కార్యదర్శిగా గంధమల్ల క్రాంతి ఎన్నికయ్యారు. పంచాయతీ పాలకవర్గం సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరు అయిన జనగామకు చెందిన డాక్టర్ పగిడిపాటి సుధా –సుగుణాకర్ రాజు దంపతులను నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ శాగ కవిత–అశోక్ దంపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఉప సర్పంచ్ బక్క సరితమల్లేష్, శాగ కైలాసం, చీటకోయిల హారీష్, కొడిదేటి శంకర్, శాగ మహేశ్వర్, వార్డు సభ్యులు రాములు, కొమురమ్మ, అనిత, నాగేష్, సరిత, ఉమ, సునీత, రంగు మురళి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నక్క సురేష్, అంజనేయులు, సుదర్శన్,ధనుంజయ్, యాదగిరి, కమలహాసన్, అరుణ్, రాకేష్, శ్రీను, అమర్, అశోక్, రంజిత్, శివ నాథ్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో పంచాయతిరాజ్ మినిస్టరియల్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 1 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతిరాజ్ మినిస్టరియల్ ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల క్యాలెండర్‌ను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు రంగు రవి, గౌరవ అధ్యక్షులు ఎం. రమేష్, ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పూర?చంద్ర రావు, కరుణాకర్, సాదిక్ పాషా, ఎల్లయ్య, తాజుద్దీన్, రామక ృష?, కోటేష్, రమణ నరేందర్, రాజ కొమురయ్య, డి. రవి, ఏ. శివకుమార్‌తో పాటు జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ సందఠరేగా ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని, ప్రభుత్వ పథకాల అమలులో వారి పాత్ర కీలకమని ముఖ్య కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు.

# ప్రమాదకరంగా మారిన కల్వర్ట్ కు నూతన పాలక వర్గం అయిన దయ చూపెనా

కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 1/అక్షరం న్యూస్:మండల కేంద్రంలోని మల్లయ్య కుంట చెరువుకు ఆనుకొని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దగ్గరలో ఉన్న కల్వర్ట్ ప్రయాణికులకు కలవర పెడుతుంది రాత్రిళ్ళు ప్రయాణం చేసేవారి సంగతైతే అటా ఇటా అన్నట్టుగా ఉంది కల్వర్టు సగం కూలి ప్రాణాంతకరంగా మారి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటి వరకూ నిర్మాణం చేపట్టలేదు ఈ రహదారిలో నిత్యం వందలాది మంది ప్రయాణిస్తున్నారని ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నూతనంగా ఎన్నికైన గ్రామ పాలక వర్గం అయిన ఈ కల్వర్టు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



# కాంస్య పథకం సాధించిన విద్యార్థిని సన్మానించిన మాజీ ఎంపీపీ



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ జనవరి 1 అక్షరం న్యూస్:

తమిళనాడు రిం ఫైర్ అండ్ ఎయిర్ ఫైల్స్ బెంచ్ రెస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఫస్ట్ ఓపెన్ నేషనల్ మల్టీ టార్గెట్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ 2025 బెంచ్ రెస్ట్ షూటింగ్ లో మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన ఎలగందుల శేఖర్ మాధురి దంపతుల కుమార్తె ఎలగందుల సాయి ప్రణవి కాంస్య పథకం సాధించిన సందఠరేగా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో క్రీడాకారిణి సాయి ప్రణవిని మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు .ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి జాతీయస్థాయిలో విజయం సాధించి మండలానికి మరియు రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకొచ్చినందుకు అభినందిస్తూ అలాగే విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి చూపెడితే భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా ఎదుగుతారని యువత చెడుదోవ పట్టకుండా వారికి నచ్చిన క్రీడలో నైపుణ్యం సాధించి వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తే రాబోవు కాలంలో తెలంగాణ ప్రభుత్వంలో కోటాలో కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారిణి సాయి ప్రణవి మండల కేంద్రంలోని వేద వ్యాస హై స్కూల్ పూర్వ విద్యార్థిని అయినందున ప్రణవిని పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపల్ కోటసదయ్య లు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బంగారి రమేష్ ఆరెల్లి రమేష్ జిన్నా రామచంద్ర రెడ్డి,గాజుల మోహన్ పోశాల శైలజ సదానందం కొత్తూరు లక్ష్మీముండయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజులమైనమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజన వేణ సదయ్య మాదాసు సతీష్ గోలి సుధాకర్ మొగిలి సదానందం వేదవ్యాస హై స్కూల్ డైరెక్టర్ గుర్రం దివాకర్ కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ దాగేటి రామచంద్రం ఎనగంటి రవి పొట్టాల ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంస్య పథకం సాధించిన విద్యార్థిని సన్మానించిన మాజీ ఎంపీపీ



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ జనవరి 1 అక్షరం న్యూస్:తమిళనాడు రిం ఫైర్ అండ్ ఎయిర్ ఫైల్స్ బెంచ్ రెస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఫస్ట్ ఓపెన్ నేషనల్ మల్టీ టార్గెట్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ 2025 బెంచ్ రెస్ట్ షూటింగ్ లో మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన ఎలగందుల శేఖర్ మాధురి దంపతుల కుమార్తె ఎలగందుల సాయి ప్రణవి కాంస్య పథకం సాధించిన సందఠరేగా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో క్రీడాకారిణి సాయి ప్రణవిని మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు .ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి జాతీయస్థాయిలో విజయం సాధించి మండలానికి మరియు రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకొచ్చినందుకు అభినందిస్తూ అలాగే విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి చూపెడితే భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా ఎదుగుతారని యువత చెడుదోవ పట్టకుండా వారికి నచ్చిన క్రీడలో నైపుణ్యం సాధించి వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తే రాబోవు కాలంలో తెలంగాణ ప్రభుత్వంలో కోటాలో కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారిణి సాయి ప్రణవి మండల కేంద్రంలోని వేద వ్యాస హై స్కూల్ పూర్వ విద్యార్థిని అయినందున ప్రణవిని పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ ప్రిన్సిపల్ కోటసదయ్య లు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బంగారి రమేష్ ఆరెల్లి రమేష్ జిన్నా రామచంద్ర రెడ్డి,గాజుల మోహన్ పోశాల శైలజ సదానందం కొత్తూరు లక్ష్మీముండయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజులమైనమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజన వేణ సదయ్య మాదాసు సతీష్ గోలి సుధాకర్ మొగిలి సదానందం వేదవ్యాస హై స్కూల్ డైరెక్టర్ గుర్రం దివాకర్ కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ దాగేటి రామచంద్రం ఎనగంటి రవి పొట్టాల ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 1 అక్షరం న్యూస్:పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కా ర్య ని ర్వ హ ణా ది కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర సందఠరేగా తెలంగాణ పంచాయతిరాజ్ మినిస్టరియల్ ఉద్యోగుల సంఘము పెద్దపల్లి జిల్లా శాఖ ఉద్యోగుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగు రవి,గౌరవ అధ్యక్షులు ఎం రమేష్ ,ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి ,పూర?చంద్ర రావు ,కరుణాకర్ ,సాదిక్ పాషా ,ఎల్లయ్య ,తాజుద్దీన్ ,రామక ృష? ,కోటేష్ ,రమన నరేందర్,రాజ కొమురయ్య డి రవి.ఏ.శివకుమార్.మరియు జిల్లా పరిషత్తు సిబ్బంది పాల్గొన్నారు

# రాగినేడు గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజా చైతన్య కార్యక్రమాలు

పెద్దపల్లి రూరల్ జనవరి 1 అక్షరం న్యూస్

రాగినేడు గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు ప్రజా చైతన్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినట్లు గ్రామ సర్పంచ్ సోమ కుమార్ తెలిపారు. ఈ సందఠరేగా గ్రామంలో నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు.

అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలోని దేవాలయం, ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందఠరేగా సర్పంచ్ సోమ కుమార్ మాట్లాడుతూ,"గ్రామ అభివ ృద్ధిలో శుభ్రత, పచ్చదనం, ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచాలని" పిలుపునిచ్చారు. పారిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమని, వారి క ృషి వల్లే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి

- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష?
- ఘనంగా పుష్పలత జన్మదిన వేడుకలు..
- నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 /వైరా (అక్షరం న్యూస్)

నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివ ృద్ధి కాంతులు వెల్లి విరియాలని డాక్టర్ కాపా మురళీక ృష? ఆకాంక్షించారు. వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు పదిమల పుష్పలత జన్మదిన వేడుకలు సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా నిరుపేద మహిళ అయినఐదో వార్డుకు చెందిన కుల్షంబికి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై. బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీక ృష? చేతుల మీదుగా కుట్టు మిషన్ ను గురువారం అందించారు. ఈ సందఠరేగా డాక్టర్ మురళీక ృష? మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ లో నుండి కుట్టు మిషన్లు గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ సద్వినియోగంచేసుకొని కుటుంబ జీవనోపాధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరం 2026లోకి గురువారం నాడు అడుగుపెడుతున్న లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులకు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర?యాలు కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో ప్రజలందరూ కలకాలం ఉండాలని వారు పేర్కొన్నారు ఈ సంవత్సరం ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివ ృద్ధి కాంతులు వెల్లి విరియాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పదిమల పుష్పలత జన్మదిన సందఠరేగా కేక్ కట్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీతఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేనిదుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ సాయిబాబా మందిరం కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ దిమ్మెను ప్రారంభించి

- జెండా ఎగరవేసిన జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం
- గ్రామ శాఖ అధ్యక్షుడు తేలుపుట్ల వెంకటేశ్వర్లు సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతనంగా తెలుగుదేశం పార్టీ దిమ్మె ను నిర్మించారు. ఈ దిమ్మె నిర్మాణం కి ఖమ్మం కి చెందిన టీడీపీ నాయకులు వనమా.వాసు 10,000/– రూపాయలు ఖర్చుల నిమిత్తం ఇచ్చినారు. ఈ సందఠరేగా వనమా వాసు మాట్లాడుతూ ప్రతి గ్రామం లో టిడిపి దిమ్మె ఉండలని, గ్రామాల్లో అన్న నందమూరి తారక రామారావు గారి అభిమానులు టీడీపి అబిమానులు ఇంకా చెక్కు చెదరకుండా ఉన్నారు. అని , రానున్న రోజుల్లో పార్టీ పరంగా నా సేవలు ఉంటాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా తెలుగుదేశం జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం విచ్చేసినారు. నూతనంగా నిర్మించిన దిమ్మె ను ఆవిష్కరించి,తెలుగుదేశం పార్టీ జెండా ఏగర వేసిన జిల్లా తెలుగు దేశం పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం,ఈ సందఠరేగా రామనాథం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. తల్లాడ మండలం లో ప్రతి గ్రామం లో టిడిపి పార్టీ బలోపేతం చేయడానికి కార్యకర్తలు క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, వనమా వాసు, సరికొండ. శ్రీనివాస రాజు, ధూపాటి భద్ర రాజు, రావూరి . రవి ప్రసాద్,దుగ్గినేని వెంకటయ్య,వడ్డే నాగేశ్వరావు,కొమ్మినేని. రామయ్య, నారపోగు. ప్రసాద్, పోట్రు.రామరావు, సరస్వతి, మందలపల్లి. రజని,ఎండి హాఫీజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తేలపుట్ల. వేంకటేశ్వర్లు, నల్లమోతు. సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



## ఆమె చూపు సజీవం

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలు దానం
- స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం
- అభినందించిన లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని స్వతంత్ర చౌక్‌లో నివాసం ఉంటున్న సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు, ప్రముఖ వ్యాపారవేత్త బుర్ర రమణయ్య భార్య కౌసల్య (64) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మ ృతి చెందారు. ఈ విషాదంలోనూ మానవత్వానికి అద్దం పట్టారు వారి కుటుంబ సభ్యులు. భార్యను కోల్పోయిన దుఃఖంలోనూ మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలనే మహత్తర నిర?యం తీసుకుని, కౌసల్య కార్నియాలను దానం చేసేందుకు భర్త రమణయ్యతో పాటు కుమారులు శ్రీకాంత్, బాలాజీ, కుమార్తెలు శ్రీలక్ష్మీ, లావణ్య ముందుకు వచ్చారు. రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కౌసల్య కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు తరలించారు. నేత్రదాత కుటుంబాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేంద్రకుమార్, రీజియన్ ఛైర్మెన్ కజాంపురం రాజేందర్, జీఎంటీ బంక రామస్వామి, పిడిజి ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి,జోన్ ఛైర్మెన్ పి. మల్లికార్జున్, సీనియర్ లయన్స్ సభ్యులు గంగాధర్, తిలక్ చక్రవర్తి, బీనీగోపాల్ త్రివేది, అన్నపూర? త్రివేది, పెషాలి చక్రవర్తి, ఆకుతోట సత్యనారాయణ, రంగమ్మ తదితరులు అభినందించారు. నేత్రదాతకు జోహార్లు అర్పించారు. అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామక ృషా?రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు తదితరులు వారి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలిపారు. కార్నియాలు దానం చేసిన కుటుంబం స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు.

## నూతన సంవత్సర రోజున చర్చిలకు స్వీట్స్ పంపిణీ చేసిన..కాంగ్రెస్ నాయకులు

**రామచంద్రపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం రామచంద్రపురం కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి గ్రామంలో ఉన్న చర్చిలకు స్వీట్స్ పంపిణీ చేశారు. రామచంద్రపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరికి ఈ నూతన సంవత్సరం కలిసి రావాలని చేసే ప్రతి పని విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట రామారావు, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రేగళ్ల రామారావు, నాయకులు నునావత్ వెంకటేశ్వర్లు, భుక్యా .బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ కి ఘన సన్మానం


**సన్మానిస్తున్న ఎస్ బిఐ బ్యాంకు మేనేజర్ మాణిక్యరావు నవీన్ కుమార్**



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా / జనవరి 1/ అక్షరం న్యూస్:మండల కేంద్రంలోని ఎస్ బిఐ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ సముద్రాల వెంకట్ కలిసి స్థానిక సర్పంచ్ బంగారి రమేష్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్ ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామ అభివ ృద్ధి కార్యక్రమాల్లో చూపుతున్న క ృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో గ్రామ అభివ ృద్ధికి మరింత సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రధానులు, యువత సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త ఏడాది బిగ్ షాక్.. భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర



కొత్త ఏడాది తొలిరోజే వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు బిగ్ షాక్ ఇచ్చాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో అల్లాడుతున్న సామాన్యులపై మరో భారం మోపాయి. దేశవ్యాప్తంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధరను భారీగా పెంచాయి. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరపై రూ.111 బాదాయి. ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబై, హైదరాబాద్ సహా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో కొత్త ధరలు నేటి నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించాయి.ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.1691.50కు పెరిగింది. కోల్‌కతాలో రూ.1,795, ముంబైలో రూ.1,642.50, చెన్నైలో రూ.1,849.50కి పెరిగింది. అయితే, కాస్త ఊరటనిచ్చే విషయం ఏంటంటే.. గ ృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కిలోల సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదు. గత కొన్ని రోజులుగా వీటి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదల హోటళ్లు, రెస్టారెంట్లు, చిరు వ్యాపారులపై మరింత భారం పడనుంది.

## రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన కార్యక్రమం



జనవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) హాజరై ముసాయిదా ఓటరు జాబితాను ప్రజల పరిశీలనార్థం విడుదల చేశారు. ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ, అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రటరీ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఓ ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేనివారు, చిరునామా మార్పులు, తప్పిదాలు ఉన్నవారు నిరీ?త గడువులోగా అభ్యంతరాలు, సూచనలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పారదర్శకంగా ఈ ప్రక్రియనునిర్వహిస్తున్నామని తెలిపారు

.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు తన వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ముసాయిదా జాబితా ప్రదర్శనతో ఓటరు నమోదు ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందని వారు పేర్కొన్నారు. రామగుండం నగర పాలక సంస్థలో ప్రస్తుతం లక్ష 82,976 ఓట్లు ఉన్నాయి. ఇందులో మగవారు 91,395 మహిళలు 91, 551 అదర్స్ 30 మంది ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

## 'అరైవ్‌అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం :

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాలిజ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్‌రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్%--%అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా,రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్%--%అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను ద ృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.'అరైవ్%--%అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు,యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,అతివేగం,సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం,మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం,రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు,ఎదురుగా వచ్చే వాహనాలు,పాదచారులు, జంతువులు,ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు.ఈ పరిస్థితుల్లో అతివేగం,ఓవర్‌టేకింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని,తప్పనిసరిగా లో–బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని,అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని, లేన్ మార్చడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా స్కిడింగ్‌ను నివారించవచ్చని చెప్పారు.తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి,తమ ప్రయాణాన్ని సురక్షితంగా మరియు విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ఎన్టీపీసీ రామగుండం నూతన సంవత్సర వేడుకలు





25జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఎన్టీపీసీ రామగుండంలో 2026 నూతన సంవత్సరాన్ని ఘనంగా స్వాగతించారు. ప్రాజెక్టు ప్రాంగణంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ %డ% టీ) చందన్ కుమార్ సమంత కేక్ కట్ చేసి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన అన్ని జనరల్ మేనేజర్లు (జీఎంలు), విభాగాధిపతులు (హెచ్ఓడీలు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, సంస్థ అభివ ృద్ధి కోసం ఉద్యోగులందరూ చూపుతున్న అంకితభావం, సమిష్టి క ృషిని ప్రశంసించారు. రాబోయే నూతన సంవత్సరం మరింత ఉత్సాహం, అభివ ృద్ధి, విజయాలను తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, సానుకూల ద ృక్పథాన్ని ప్రతిబింబించిన ఈ వేడుక, 2026 సంవత్సరానికి ఉత్సాహభరితమైన ఆరంభానికి నాంది పలికిందని అధికారులు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి ప్రజా పాలన తుంబూరు దయాకర్ రెడ్డి



**క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)ఖమ్మం: ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి



కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలాలు నూతన సంవత్సరంలో కూడా ప్రతి అర్హుడికి చేరాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రజా పాలనలో రెండేళ్ల కాలంలోనే "మంత్రి పొంగులేటి మార్క్" స్పష్టంగా కనిపిస్తోందని, సొంత నియోజకవర్గం పాలేరుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ సంక్షేమ పథకాల అమలులో ఆయన ప్రత్యేక ముద్ర వేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

**పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు**



హైదరాబాద,జనవరి1 (అక్షరం న్యూస్)
ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల

**స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి**



హైదరాబాద,జనవరి1 అక్షరం న్యూస్)
కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

## మనీలాండరింగ్ కేసులో ఇడి దాడులు

- **అండర్ అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ ఇంట్లో సోదాలు**
- **భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత**

న్యూఢిల్లీ,జనవరి1అక్షరం న్యూస్)
మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇంద్రజీత్ ప్రైవేట్ ÷నాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భం గా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్,అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15 కి పైగా ఎఫ్‌ఐఆర్ లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

హైదరాబాద,జనవరి1 అక్షరం న్యూస్)
2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్‌ఈ పంచాయితీకి బిఆర్‌ఎస్ సిద్దం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్ధం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్‌ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పవ÷-లాన్‌చేసిందన్నది బిఆర్‌ఎస్ నేతల ఆరోపణగా



ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్‌ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్‌ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్‌ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

### 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్

జయపుర,జనవరి1 రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప÷-లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తిరుమల లడ్డూకు భలే గిరాకీ

**భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు**

తిరుమల,జనవరి1 అక్షరం న్యూస్)
గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు టిటిడి తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది.
ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్టలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు టిటిడి పేర్కొంది.

## ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

**ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత**

ముంబై,జనవరి1అక్షరం న్యూస్))
నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

## గచ్చిబౌలిలో యువకుడు అనుమానాస్పద మృతి

హైదరాబాద్,జనవరి1 (అక్షరం న్యూస్)
గచ్చిబౌలిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బుధవారం రాత్రి కొండాపూర్ శ్రీరాం నగర్ కాలనీ నుంచి బోటానికల్ గార్డెన్ వైపు.. పాలపిట్ట పార్క్ సమీపంలోని రహదారిపై శంకర్ (19) అనే యువకుడు నిర్జీవంగా పడి ఉన్నాడు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. అతడి జేబులోని సెల్ ఫోన్ ద్వారా అతని స్నేహితులకు సమాచారం ఇచ్చారు. స్నేహితులు వెంటనే పాలపిట్ట పార్క్ వద్దకు చేరుకుని శంకర్‌ను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. శంకర్ సోదరుడు పోలీసులను ఆశ్రయించాడు. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పాలపిట్ట పార్క్ సమీపంలో సీసీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. అతడి మృతి గల కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. మృతుడు శంకర్.. నగరంలోని ఒక ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

## శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నూతన సంవత్సర వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 01/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. డాక్టర్ ముక్క రాము మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ ఆయువారోగ్యాలతో ఉండాలని కోరారు. జమ్మికుంట మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ రాణి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ముసుగులో మద్యం దందా.

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 1 / అక్షరం న్యూస్ – : కొత్తగూడెం కార్పొరేషన్ ముసుగులో మద్యం దందాకు తెరలేపారని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ అయితే అభివ ృద్ధి జరుగుతుందని పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి అభివ ృద్ధి చేస్తామని ప్రగలాలు పలికి ఆవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేషన్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కొత్తగూడెం పట్టణంలో రెండు లిక్కర్ మార్ట్ షాపులను,పాల్వంచ పట్టణంలో ఒకటి లిక్కర్ మార్ట్ షాపులను ప్రారంభించారని, సుజాతనగర్ లో జాతీయ ప్రధాన రహదారి పక్కన నాలుగు వైన్ షాపులను ఏర్పాటుచేసి యదేఛగా మద్యం దందాకు తెరలేపారని ఘాటువ్యాఖ్యలు చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు అయితే నాలుగు పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే పరిశ్రమలు రాకుండా వైన్ షాపులు,లిక్కర్ మార్ట్ లు వచ్చాయని దెప్పిపొడిచారు. కార్పొరేషన్ ముసుగులో విచ్చలవిడిగా మద్యం అందుబాటులోకి రావడం వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉందని, అభివ ృద్ధి అంటే మద్యం అమ్మకాలు కాదని,ప్రభుత్వం మద్యం అమ్మకాలపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్, గజ్జల శంకర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

- ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమదాలు నివారించవచ్చు.
- హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 01/అక్షర న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారి భద్రత ట్రాఫిక్ నియమాల అవగాహన కార్యక్రమాన్ని హుజురాబాద్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. రహదారి భద్రత మరియు ట్రాఫిక్ నియమాలులో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి వాహనదారుడు విధిగా పాటించిన నాడే ప్రమాదాలను నివారించవచ్చునని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు అన్నా రు.వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.రోడ్డు బద్రతపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామని వివరించారు. ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని తెలిపారు.ప్రమాదాలను ఆరికట్టడం, వాహనా లు నడపడం, ఆతివేగం వల్ల దుష్పరిణామాలు, ఆ తర్వా త ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.డ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. తాగి వాహనాలు నడిపేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందకు ప్రయత్నిస్తామని తెలిపారు. రోడ్డు నిబంధన లు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు.ముఖ్య సూచనలు హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ పెట్టుకోండి.మొబైల్ ఫోన్ వాడకండి తాగి నడపకండి, వేరేవారిని నడవనివ్వకండి.వేగాన్ని తగ్గించండి.ట్రాఫిక్ నియమాలు పాటించండి ట్రాఫిక్ నియమాలు, సంకేతాల ప్రాముఖ్యతను తెలియజేయడం.ప్రధాన లక్ష్యాలు అవగాహన కల్పించడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ , లారీ అసోసియేషన్ ఓనర్స్ , డ్రైవర్స్ పాల్గొన్నారు..

## సింగరేణి ఇల్లందు క్లబ్‌లో నూతన సంవత్సరం 2026 వేడుకలు



మంచిర్యాల జిల్లా /మందమర్రి /జనవరి 1 /అక్షరం న్యూస్ –
మంచిర్యాల జిల్లా మందమర్రిలోని సింగరేణి ఇల్లందు క్లబ్ ఆవరణలో నూతన సంవత్సరం%--%2026 వేడుకలను సింగరేణి అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాక ృష? శ్రీ వాణి పాల్గొన్నారు. ఆయన ముందుగా సింగరేణి కార్మికులకు, అధికారులకు, ఉన్నతాధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సిబ్బందితో కలిసి న ృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు.డిసెంబర్ 31 సందర్భంగా సందేశం ఇస్తూ, గతంలో ఎదురైన బాధలను మరచిపోయి, కొత్త సంవత్సరంలో ద ృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. మంచి అలవాట్లను అలవరుచుకుని, నూతన విజయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం నిరాశాజనకంగా గడిచినట్లయితే, రాబోయే కొత్త సంవత్సరం ఆశాజనకంగా, కొత్త ఉత్సాహంతో సాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు




మంచిర్యాల జిల్లా / బెల్లంపల్లి /జనవరి 1 /అక్షరం న్యూస్–
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఆంగ్ల నూతన సంవత్సరం%--%2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ పాండురంగ చారి (డిప్యూటీ సీఎంఓ), డి.ఆర్. శ్రీధర్ (ఏరియా హాస్పిటల్ ఫిట్ కార్యదర్శి %--% ఏఐటీయూసీ), ఎన్. పాలుగొని హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ, కొత్త సంవత్సరం సందర్భంగా ఏరియా హాస్పిటల్ సిబ్బంది అందరికీ సుఖసంతోషాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు తొలగి సంతోషాలు వెల్లివిరియాలని, ముఖాల్లో చిరునవ్వులు వెలగాలని మనసూర్తిగా కోరుతూ హాస్పిటల్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ కామేశ్వరి, ఆఫీస్ స్టాఫ్ అసిస్టెంట్ మేటర్ క ృష?వేణి, సిస్టర్స్, వార్డు అసిస్టెంట్లు, ఏరియా హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, జనరల్ అసిస్టెంట్లు, ఎక్స్‌రే టెక్నీషియన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ పైలెట్లు, కాంట్రాక్ట్ ఆయాలు, కాంట్రాక్ట్ స్కావెంజర్లు, కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొని నూతన సంవత్సరం%--%2026 శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు.

## మంచిర్యాల జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల/ జనవరి 1 /అక్షరం న్యూస్–
అభివ ృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా నస్పూర్‌లోని సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివ ృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివ ృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి క ృష?మూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివ ృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివ ృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా సర్వతోముఖాభివ ృద్ధికి అధికారులు సమిష్టిగా క ృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దంపల్లి నూతన పాలకవర్గంతో నూతన సంవత్సరం సందర్భంగా మొదటి గ్రామసభ



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 01/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకున్న పాలకవర్గం గురువారం రోజున నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ అభివ ృద్ధికి ఎటువంటి మార్పులు చేర్పులకుగాను ఒక కమిటీని ఏర్పరచుకున్నారు.ఈ కమిటీలో భాగంగా గ్రామంలో మౌలిక వసతుల అభివ ృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం ,ఆరోగ్య సేవల మెరుగుదల కోసం తగు చర్యలు, ఉపాధి హామీ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, ఉప సర్పంచ్ దొడ్డే నాగరాజు గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దంపల్లి గ్రామ, కార్యదర్శి ప్రదీప్, వార్డు సభ్యులు, ఎస్ ఆర్ పి సాంబ శివ చారి, ఏపీవో లక్ష్మణ్ రెడ్డి, ఆర్ పి స్వాతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభిరామ్ ఐఏఎస్ అకాడమీ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...

- పాల్గొన్న ఎంపీ రఘురామ రెడ్డి, మువ్వా విజయబాబు, నారపోగు వెంకట్...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జనవరి 1 (అక్షరం న్యూస్)
తల్లాడ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఇలా సాగరపు అభిరామ్ ఐఏఎస్ అకాడమీ అధినేత అనే విషయము మనందరికీ తెలిసినదే, దీనిలోని భాగంగా అకాడమీకి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో మంత్రి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కిష్టాపురం చెందిన ఇలా సాగరపు అభిరామ్ నేటి సమాజంలో ఎంతోమంది విద్యార్థులను అత్యున్నత శిఖరాలను అధిరోహించుటకు గాను, తనదైన శైలిలో విద్యాబుద్ధులను నేర్పుతున్న ఐఏఎస్ అకాడమీ అధినేత అభిరామ్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నారపోగు వెంకట్, ఇలా సాగరపు నందా కిషోర్ , ఇశ్నేపల్లి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియా డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం రాధా కృష




మంచిర్యాల జిల్లా /మందమర్రి /జనవరి 1 /అక్షరం న్యూస్ –
మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఛాంబర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసెంబర్ నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ రాధాక ృష? వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మందమర్రి సింగరేణి ఏరియాకు డిసెంబర్ నెలకు గాను 2,57,499 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర?యించగా, 1,97,522 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి 77 శాతం ప్రగతిని నమోదు చేసినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో కేకే ఓసీలో నూతన కాంట్రాక్టుతో ఓబీ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే అండర్ గ్రౌండ్ కేకే%--%5, కాసిపేట్%--%1, 2 గనుల్లో హాజరు శాతాన్ని పెంచి, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.త్వరలో ఆర్‌కేపీ ఓసీ ప్రారంభం కానున్నదని, డిసెంబర్ 3న నిర్వహించిన పబ్లిక్ హియరింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. మందమర్రి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరిగి, ప్రభుత్వం నిర?యించిన లక్ష్యాలను సునాయాసంగా సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్మికులు, అధికారులు సమిష్టిగా క ృషి చేసి రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని ఆయన కోరారు. అలాగే సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆర్‌కే%--%1ఏ వద్ద సమ్మక్క%--%సారలమ్మ జాతర ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం, పర్సనల్ మేనేజర్, ఐడీ కిరణ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు..

## ప్రగతి సారథికి 'నవ' శుభాకాంక్షలు

- సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను
- కలిసిన మంత్రి పొంగులేటి..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందఠరేగా ముఖ్యమంత్రికి పుష్పగుఛరే అందజేసి హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మారుమూల పేద గిరిజన గ్రామంలో

- బ్లాంకెట్లు (రగ్గులు) మరియు డ్రస్
- మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన..
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రగ్గులు మరియు డ్రస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలలో పేద గిరిజనులకు 200 బ్లాంకెట్లు (రగ్గులు), 250 టార్పాలిన్లు, 700 మందికి డ్రెస్ మెటీరియల్ను సుమారు రూ.10లక్షల విలువ గల వస్తువులను పంపిణీ చేయు కార్యక్రమాన్ని గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించినారు. ఇట్టి పంపిణీ చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్లోని గిరిజన గ్రామాల్లో పేదలకు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ సందఠరేగా రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా"ఎస్. ఎల్. కాంతారావు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు. ఈ బ్లాంకెట్(రగ్గులు), టార్పాలిన్లు, డ్రస్ మెటీరియల్ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ద్వారా వచ్చినాయని, 'అభయ' ఫౌండేషన్ హైదరాబాద్ వారు వీటిని సమకూర్చారని, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీరాములు వీటిని అందజేసినారని,

వీరి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందఠరేగా వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా "ఎస్. ఎల్.కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డా"వి. కామేశ్వరరావు, ప్రొఫెసర్.పి.పద్మ, ఆరుద్ర సత్యనారాయణ, ఆదినారాయణ, ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్



టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడు తున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు.

# మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, చైర్మన్ విజయ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన నారపోగు వెంకట్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్ పలువురు ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబులను హైదరాబాదులోని సెక్రటేరియట్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఆయన బొకే, పుష్పగుచ్ఛం అందించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా వారితో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అభిరామ్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ విలాసాగరం అభిరామ్, చార్టర్ అకౌంటెంట్ విలాసాగరం నంద కిషోర్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యువజన విభాగం నాయకులు ఇస్నపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు రావూరి దేవ పాల్గొన్నారు.



# సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'




నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పి÷-లళై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# సంక్రాంతి బరిలో అనగనగా ఒక రాజు

### అందరూ ఆదరించాలన్న నవీన్ పోలిశెట్టి




'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం' అని కథానాయకుడు నవీన్ పొలిశెట్టి అన్నారు. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదల వుతున్న అన్ని చిత్రాలు విజయం సాధిం చాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది' అన్నారు. 'ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరిం చాలని కోరుతున్నా' అంది నటి మీనాక్షి చౌదరి.

# సిడ్నీ టెస్టులో గెలిస్తేనే స్టోక్స్-మెక్‌కల్లమ్‌పై నమ్మకం వచ్చేది

### యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టు ముందు మైకెల్ వాన్ వ్యాఖ్యలు



ఇంగ్లండ్ క్రికెట్ భవిష్యత్తును నిర?యించే మ్యాచ్‌గా సిడ్నీ టెస్టు మారవచ్చని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ హెచ్చరించాడు. బాక్సింగ్ డే టెస్టులో వచ్చిన విజయంతో ఇంగ్లండ్ జట్టుకు ఆత్మవిశ్వాసం పెరిగినా, అది పూర్తిస్థాయి టెస్ట్ విజయం కాదని, సిడ్నీలో జరిగే ఆఖరి యాషెస్ టెస్ట్ అసలు పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు.సిరీస్ ఆరంభంలోని తొలి మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ దారుణంగా విఫలమై యాషెస్ కోల్పోయింది. అయితే ఎంసీజీలో బౌలర్లకు అనుకూలంగా మారిన పిచ్‌పై ఇంగ్లండ్ రాణించింది. ఆ మ్యాచ్‌లో మొత్తం 36 వికెట్లు పడగా, అన్నీ ఫాస్ట్ బౌలర్లకే దక్కాయి. రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగియడంతో అది నిజమైన టెస్ట్ క్రికెట్ కంటే లాటరీలా అనిపించిందని వాన్ వ్యాఖ్యానించాడు.సిడ్నీ టెస్టు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించిన వాన్, మెల్‌బోర్న్ విజయం మంచి మోరల్ బూస్ట్ ఇచ్చినా, అది ఇంగ్లండ్ జట్టు నిజమైన పురోగతిని చూపించలేదన్నారు. "ఇది రెండు రోజుల మ్యాచ్ కాకూడదు. ఇక్కడ గట్టి పోరాటం చేసి గెలిస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ నిజంగా ముందుకు వెళ్తుందనడానికి ఆధారంగా ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశాడు.ఎంసీజీలో వచ్చిన విజయం 2011 తర్వాత ఆస్ట్రేలియాలో ఇంగ్లండ్ సాధించిన తొలి టెస్ట్ విజయం కావడం గమనార్హం. ఈ గెలుపుతో 5,000 రోజులకు పైగా సాగిన నిరీక్షణకు ఇంగ్లండ్ ముగింపు పలికింది. బ్రెండన్ మెక్కల్లమ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంగ్లండ్ 45 టెస్టులు ఆడి, 25 గెలిచి 17 ఓడింది.

అయితే సిడ్నీలో భారీ ఓటమి ఎదురైతే జట్టు నాయకత్వంపై నిజాయితీగల చర్చలు తప్పవని వాన్ హెచ్చరించాడు. "స్టోక్స్, బాజ్ (మెక్కల్లమ్) కొనసాగుతారని నాకు అనుమానం లేదు. కానీ సిడ్నీలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే, లోతైన ఆత్మపరిశీలన అవసరం. కొన్ని తప్పులు జరిగాయని అంగీకరించకపోతే ముందుకు వెళ్లడం కష్టం" అని అన్నాడు. అతి వేగంగా మార్పులు చేయడం సరైన మార్గం కాదని, కానీ తప్పులను ఒప్పుకుని పరిపక్వతతో ముందుకు సాగాలని వాన్ సూచించాడు. జట్టు మాటల్లో, ఆటలో మరింత మెచ్యూరిటీ అవసరమని, అలా చేస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ బలంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డాడు.

# వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

**ఘనంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 వైరా ( అక్షరం న్యూస్)

వైరా లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గ ప్రసాద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .ఈ సందరరేగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆస్ట్రేలియాలో ఉన్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి వాట్సప్ వీడియో కాల్ లో శుభాకాంక్షలు తెలియజేశారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నిస్వార్థ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో అతను సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నారు వారు ఇలానే



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సేవలో ఎప్పుడు ముందుండాలని వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు... ఈ కార్యక్రమంలో రాంపూడి రోశయ్య, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, పణితి శ్రీను, నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, గొల్లపూడి కృషా?రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, పెద్దపోలు లక్ష్మయ్య, బొర్రా గోవిందరావు, పువ్వాళ్ళ రాము, కొల్లి రమేష్, ఆది ఆనందరావు, కర్నాటి హనుమంతరావు, పోటు మధు, వాడపల్లి రామారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కొమరనేని కిరణ్, చెరుకూరి కిరణ్, తోటకూర గోపి, ఏదునూరి శ్రీను (బుజ్జి), షేక్ ఖమ్మం మీరా, షేక్ బీబా తోటకూర వీరబాబు, రేచర్ల వెంకటేష్, వాంకుడొతు భిక్యా, షేక్ పండు, నరవనేని బుజ్జి, తడికమళ్ళ నాగేశ్వరావు, కంభంపాటి సత్యనారాయణ, కర్లకంటి రాజా, సత్తెనపల్లి నరసింహారావు, తోటకూర నాగరాజు, చీమల రాకేష్, తదితరులు పాల్గొన్నారు..

## ఊరురా ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు..




జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జనవరి 01: కొత్త ఆశలు.. సరికొత్త నిర?యాలతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ మండలంలో నూతన సంవత్సర వేడుకలను అన్ని వర్గాలకు చెందిన వారు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాత సంత్సరం 2025కు వీడ్కోలు పలుకుతూ బుధవారం అర్ధరాత్రి వరకు ప్రజలు విందులు, వినోదాలతో మునిగితేలారు. 2026కు స్వాగతం పలుక తూ.. అర్ధరాత్రి 12 గంటలు దాటే వరకు నిరీక్షించిన తర్వాత యువకులు ఒక్కసారిగా ఆయా గ్రామాలలో జోరు గా...హుషారుగా కేరింతలు కోడుతూ..టపాసులు పేల్చుతూ నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలో పలువురు కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేస్తూ నూతన సంవత్సర వేడుకలను ఉత్సహహరిత వాతావరణం లో వైభవంగా నిర్వహించారు. మరి కొందరు కుటుంబ సభ్యుల మధ్య 2026 నూతన సంవత్సర కేకు కట్ 2026 నూతన సంవత్సర కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. యువకులు హ్యాపి న్యూ ఇయర్ అంటూ చిందులేసుకుంటూ...ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముంగిట నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే రంగురంగుల ముగ్గులు వేశారు మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. క్రైస్తవులు చర్చిలలో ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావటి భాస్కర్, పేర్ని రవి, ఐఎన్టీయుసీ రాష్ట్ర నాయకుడు నీలం ఐలేష్ గుండ వెంకటయ్య, నీలం యువరాజ్, మేకల విశాల్, రాజ్ కు మార్, కొలి పాక మల్లేష్, రంగోజు ఈశ్వరయ్య, సిద్దేశ్, దుబ్బాక యాదగిరి, పెద్దగోని రాజు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ మాజీ చైర్మన్

- సూతకాని జైపాల్ ఆధ్వర్యంలో
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 వైరా/ అక్షరం న్యూస్)

వైరా మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర సందరరేగా కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మోరు శ్రీకాంత్, గాజుల మహేశ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి,వైరా ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష?,వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు, దేవిశెట్టి సైదులు,తిరుపతిరావు, వైరా మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగి వెంకన్న,వరపర్ల బాబురావు,దాసరి నాగరాజు, దుగ్గిరాల మహేశ్, లక్ష్మణ్,ఎడ్ల పృథ్వీ రాజు, తాళ్లూరి జంపన్న, సాయి, మురళి, అఖిల్, బాలయేసు, రాకేష్, కరుణా సాగర్, మనోజ్, విష?, చరణ్, సురేష్, శేషు, తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ చీరాలతో మహిళలలో ఆనొందోత్సవాలు



మద్నూర్ / జనవరి 01 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వారి అభ్యున్నతి కోసం వారి సంక్షేమల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు పర్చడంతో రాష్ట్రంలో మహిళలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో సర్పంచ్ అశోక్ పటేల్ పంపిణి చేసిన ఇందిరమ్మ చిరాలు పట్ల మహిళలు సంతోష వ్యక్త పర్చడం జరుగుతుంది. ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో నాణ్యమైన ఇందిరమ్మ చిరాలు ఒకే రకంగా ఉండటం తో నాణ్యత కూడిన సారీలు ఆడవాళ్లకు ఆకర్షణంగా ఏర్పడటం జరుగుతుందని మహిళలు తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. సర్పంచ్ ఇచ్చిన ఇందిరమ్మ చిరాలు మహిళలు సంతోషం తో చిరాలు కట్టుకొని ఆయా గ్రామాలకు వేసుకొని పండుగలకు, ఫంక్షన్ లకు, దూరపు ప్రాంతాలకు మహిళలు అధికంగా ఇందిరమ్మ చిరాలు తొడకొని వెళ్తున్నారు. గత టి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో ఇచ్చిన చిరాలు కేవలం వ్యవసాయా పనులకు మహిళలు ఉపయోగించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ చిరాలు బతుకమ్మ చీరాల కంటే 100 % మంచిగా ఉన్నాయని మహిళలు ఇందిరమ్మ చీరాల ప్రాధాన్యతాను తెలియజేయడం జరుగుతుంది. నాణ్యమైన ఇందిరమ్మ చిరాలు పంపిణి చేయడంతో మహిళలు సంతోషంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల కు ఓటు ద్వారా గెల్పించడం జరిగిందని మెనూర్ గ్రామానికి చెందిన ఎంబల్వార్ లక్ష్మి తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు చెప్పిన రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి ఒకటి పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా బుధవారం హైదరాబాద్‌లో పలు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, అభివృద్ధి, సంక్షేమాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, మంథని శాసనసభ్యుడు దుద్దిల్ల శ్రీధర్ బాబును కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగాలని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ భేటీ సౌహార్ద వాతావరణంలో సాగింది .

## గ్రామ గ్రామాన తెలుగుదేశం జెండా ఎగరవేయాలి

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు
- అధ్యక్షుడు వాసిరెడ్డి విశ్వనాథం



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1/తల్లాడ (అక్షరం న్యూస్)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం కోరారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ దిమ్మెపై పార్టీ జండాను పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం జిల్లా నాయకులు వనమా వాసు ఎగురవేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. గత నెలలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో పార్టీ బలంతో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గెలుచుకోవటం జరిగిందని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ కార్పొరేషన్ స్థానాలను గెలుచుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఎలా ఏర్పడిందో తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చే 2028 సంవత్సరం జనరల్ ఎన్నికలలో కూటమిగా ఏర్పడేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామ గ్రామాన పార్టీ పతాకాలను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు వనమా వాసు,జిల్లా నాయకులు మందమల్లి రజని పోటు సరస్వతి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు పార్టీ సీనియర్ నాయకులు ధూపాటి భద్రరాజు నర్వనేని శంకర్రావు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తేలపుట్ల వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి నాగేశ్వరరావు కొమ్మినేని రామయ్య రావు రవి ప్రసాద్ స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా బీమా కోరేగాం విజయోత్సవ శౌర్య దివస్




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భీమా కోరేగాం విజయోత్సవ శౌర్య దివాస్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన భీమా కోరేగాం విజయోత్సవ కార్యక్రమంలో, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ లు, పాల్గొని మాట్లాడారు, దళిత అనగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం 500 మంది మహర్ సైనికులు 28 వేల మంది పీష్వాలను ఓడించి విజయం సాధించారని అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం పూలే సమీపంలోని భీమా కోరేగాం స్థూపం వద్దకు వచ్చి ఘన నివాళులర్పించేవారున్నారు అంతటి చరిత్రత్మకమైన విజయోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు, దళితులు ఆత్మగౌరవం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, ఏఐటీయూ సి నాయకులు కందుకూరి రాజారత్నం, ఎం ఏ కరీం,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా కోకన్వీనర్ బాల అంకుష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ డి.ఎస్.పి నాయకులు, పెరిక రవి, పుల్లూరి మహేందర్, కనకం గణేష్, బాదేవెంకటేశం, కలువల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధిల్లు వేయ్యేళ్లు జీవించు నూరేళ్లు

## శ్రీపతి శంకర్ కుటుంబానికి సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే సతీమణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పార్టీకి అంకితభావంతో సేవలందించిన శ్రీపతి శంకర్ అనారోగ్య కారణాలతో బుధవారం తెల్లవారుజామున మ ృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న రామగుండం శాసనసభ్యుడు ఎంఎస్ రాజ్ ఠాకూర్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ సమాచారం అందిన వెంటనే ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ కుక్కల గూడూరు గ్రామానికి చేరుకున్నారు. ఆమె శ్రీపతి శంకర్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ తీరని లోటును భర్తీ చేయలేమని, అయితే కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ భావోద్వేగంగా మాట్లాడుతూ, శ్రీపతి శంకర్ కేవలం నాయకుడు మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అంకితమైన కార్యకర్తగా పనిచేశారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, పార్టీ ఒక నిజమైన పోరాట వీరుణి? కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపతి శంకర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీపతి శంకర్‌కు చివరి నివాళులు అర్పించారు. ఈ ఘటనతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## సర్పంచ్ అశోక్ పటేల్ కు సన్మానం చేసిన ఎంబల్వార్ కుటుంబం



మద్నూర్ / జనవరి 01 (అక్షరం న్యూస్ -, కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్ కు ఎంబల్వార్ లక్ష్మి, వైష?వి, వైభవి కుటుంబ సభ్యులు సన్మానం చేశారు. గురువారం రోజున నూతన సంవత్సరం నాడు ఎంబల్వార్ లక్ష్మి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వారి ఇంట్లో సర్పంచ్ అశోక్ పటేల్ కు శాలువా పూలమాల వేసి సన్మానం చేయడం జరిగింది. సర్పంచ్ అశోక్ పటేల్ తో పాటు మెనూర్ గ్రామ యువ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామట్ వార్ సాయిబాబా కు సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సర్పంచ్ ను కోరారు. సర్పంచ్ స్పందించి గ్రామ అభివ ృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు సేవాలు అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో నిధులు మంజూరు చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



### నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు, ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు. అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమీటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని, అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివ ృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.

- ఊరువాడ తుమ్మనపల్లి శ్రీనన్న జన్మదిన వేడుకలు

- వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్ల అన్నదాన కార్యక్రమం



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 01 (అక్షరం న్యూస్)

వర్ధిల్లు వెయ్యేళ్ళు....జీవించు నూరేళ్ళు... తరించే నీవాళ్ళు... స్మరిస్తూ అయినోళ్లు....నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఊరువాడ నుస్తులాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనన్న జన్మదిన వేడుకలను గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామక ృష? కాలనీ, నుస్తులాపూర్, పర్లపల్లి గ్రామాల్లో అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇంద్రనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. నుస్తులాపూర్ గ్రామంలో తన సొంత ఖర్చులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గతంలో ఉన్న వాటర్ ప్లాంట్ పాడవడంతో గ్రామ ప్రజలకు స్వఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్లను వెడల్పు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని తెలిపారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. రామక ృష? కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెలోరే హాస్టల్‌లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను నాగరాజ్, బెజ్జంకి శ్రావణ్, అనిల్, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కరీంనగర్ సివిల్ హాస్పిటల్‌లో లయన్స్ క్లబ్ సౌజన్యంతో గుంటి మధుకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నుస్తులాపూర్ ప్రాథమిక పాఠశాలలో గూడ సందీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్‌తో పాటు స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు గుంటి లావణ్య, మల్లేశం, నీలం చంద్రారెడ్డి, మక్తపల్లి ఉపసర్పంచ్ పెంట చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎల్. గౌడ్, మేడి అంజయ్య, గుంటి మధు, తమ్మనవేని రాజు యాదవ్, మహమ్మద్ నిస్సార్, రొడ్డా అనిల్, రాజేంద్రప్రసాద్, రమేష్ యాదవ్, తమ్మనవేని శ్రీను యాదవ్, అన్సర్, పోతు మహేష్, కొమ్మ కుమార్, కొయ్యడ రాములు, కెమెరా బాబు, బూడిద శ్రీనివాస్, పార్నంది శ్రీనివాస్, పార్నంది జగదీష్, వేముల సంపత్, తుమ్మల రమేష్, మాచర్ల అనిల్, మాచర్ల శ్రీనివాస్‌తో పాటు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా నిల్వలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..
- జిల్లాలో అందుబాటులో 13 వేల 453
- మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్..
- యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు..
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)

సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి ద ృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇల్లందకుంట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 01/అక్షరం న్యూస్: ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటైన గ్రామ ఉప సర్పంచ్ ల ఫోరం నూతన కమిటీని గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దారా సురేష్, సిరిసేడు సర్పంచ్ శ్యామల కుమార్ పాల్గొని నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ ల ఫోరం గౌరవ అధ్యక్షులుగా. ఆరెల్లి రమేష్(మల్యాల), అధ్యక్షులుగా, నాగపురి వంశీక ృష? (సిరిసేడు) ఉపాధ్యక్షులుగా, కోడూరి చంద్రయ్య (లక్ష్మాజిపల్లి), పిట్టల రాజు (సీతంపేట), పెరుమండ్ల రంజిత్ కుమార్ (ఇల్లందకుంట), ప్రధాన కార్యదర్శిగా. చెట్ల వినీత శ్రీనివాస్ (చిన్న కోమిటీ పల్లి), కోశాధికారిగా. కనుకల తిరుపతిరెడ్డి (మల్లన్న పల్లి) కార్యదర్శులుగా, కడారి. పద్మ నవీన్(మర్రివానిపల్లి), కారెట్లపల్లి రాజు (వాగోడురామన్న పల్లి), కార్యవర్గ సభ్యులుగా. వట్టపల్లి శరత్ చంద్ర, చల్లూరి కుమార్, గడ్డి మహేష్, సామిడి సురేందర్, ఇంగ్లీ లక్ష్మయ్య, కన్నూరి ప్రవీణ్, పెరుమళ్ళ మొండయ్య, కాసం ఇంద్రారెడ్డి, మ్యాదర తిరుపతి,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సదా ఆశయ ఫౌండేషన్‌కు సౌండ్ సిస్టం వితరణ



ఓదె పెద్దపల్లి జనవరి 01(అక్షరం న్యూస్)

నేత్రదాత ఖ్యాతం శ్రీహరి పరమపదించి న విషయం తెలిసిందే మ ృతుడి నేత్రాలు సదా ఆశయ ఫౌండేషన్కు దానం చేశారు అదే తరుణంలో కొన్ని రోజులుగా సదాశివ ఫౌండేషన్ సౌండ్ సిస్టం పనిచేయకపోవడం గమనించిన నేత్రదాత అయిన శ్రీహరి భార్య రాజేశ్వరి పెద్ద మనసుతో ఫౌండేషన్కు సౌండ్ సిస్టం బహూకరించారు ఈ సౌండ్ సిస్టంను మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ తన భర్త నేత్రాలను దానం చేసిన సంస్థకు సౌండ్ సిస్టం పనిచేస్తలేదని తెలిసిన వెంటనే మంచి మనసుతో సౌండ్ సిస్టం సదాశివ ఫౌండేషన్కు అందించడం చాలా ఆనందించిన విషయమని వారికి మనసూర్తిగా అభినందించారు సిస్టమ్ పది సంవత్సరాల క్రితం సదాశయ ఫౌండేషన్ ఓదెల బ ృందానికి బహూకరించారని , అలాగే ఫౌండేషన్ సౌండ్ సిస్టమ్ ఈ మధ్య కాలంలో రిపేర్లు అవుతూ పాడైపోయిందని తెలుసుకొని, పెద్ద మనస్సుతో మరొక సౌండ్ సిస్టమ్ బహుకరించడం ఎంతో పుణ్య కార్యమని అభినందనలు తెలిపినారు. డాక్టర్ మేరుగు భీష్మాచారి మాట్లాడుతూ సౌండ్ సిస్టమ్ పనిచేయడం లేదని క్యాత0 రాజేశ్వరి కి తెలియపర్చగానే, అందుకు వారి సమ్మతిని వెంటనే తెలిపారు. మీరు ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ సమాజానికి ఉపయోగపడుతున్నారని, అట్టి సేవలలో నన్ను భాగస్వామిని చేస్తూ సౌండ్ సిస్టమ్ ఇచ్చే అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందని వారు అనడం వారి ఉన్నత వక్తిత్వానికి నిదర్శనం అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కొండ్ర వేణు, క్యాత0 మల్లేశం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మెరుగు సారంగం, పోలోజు రమేష్, బాలసాని సంతోష్, మెరుగు రాం నారాయణ, జీడి నవీన్ పాల్గొని క్యాత0 రాజేశ్వరి గారికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## మెనూర్ సర్పంచ్ అశోక్ పటేల్‌కు దెగ్లూరు లో సన్మానం



మద్నూర్ /జనవరి 01 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మండలమైన మద్నూర్ మండలం మెనూర్ గ్రామ యువ సర్పంచ్ అశోక్ పటేల్ కు పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర లోని దెగ్లూరు తాలూకా లో సన్మానం చేయడం జరిగింది. గురువారం రోజున నాందేడ్ జిల్లా దెగ్లూరు కేంద్రంలో ఒక ఫంక్షన్ హాల్ లో మై లైఫ్ స్టైల్ అనే సంస్థ సభ్యులు స్టేజ్ పైన సర్పంచ్ అశోక్ పటేల్ కు శాలువా పుష్పగుచ్ఛం అందించి సభలో సన్మానం చేశారు. మై లైఫ్ స్టైల్ సంస్థ ముఖ్యంగా మార్కెటింగ్, గ్లోబల్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఉమ్మడి రాష్ట్రాలలో వారి యొక్క వ్యాపారాన్ని ప్రభాలించడం జరుగుతుంది. మై లైఫ్ స్టైల్ సంస్థ సునీల్ జాదవ్ (సి. టి. సి ), ఫరీద్ సెట్ ( యస్. పి. సి ),:బి. భూమయ్య (టైగర్ ), రవి, నిసార్ పటేల్ (ఈగల్ ) సభ్యులు మెనూర్ సర్పంచ్ అశోక్ పటేల్, ఉప సర్పంచ్ మలుకు కు సన్మానం చేశారు.

# జమ్మికుంట మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం

- ఈటల చేసిన అభివృద్ధి తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమీ లేదు
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు. ఎర్రబెల్లి సంపత్ రావు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 01/అక్షరం న్యూస్: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,జమ్మికుంట మాజీ సర్పంచ్ ఏర్రంరాజు సురేందర్ రాజు, లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందరరేగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు.గతంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఈటల రాజేందర్ అన్ని రకాల అభివ ృద్ధి చేశారని,నేటికీ ఆయన చేసిన అభివ ృద్దే కనపడుతుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం గానీ,స్థానిక ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డి గానీ చేసింది శూన్యం అని నాయకులు స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటిమెంట్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచాడని,గెలిచిన తర్వాత నియోజక వర్గం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని బీజేపీ నాయకులు మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీకి ఏం చేసింద్రో చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు . రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఈటల రాజేందర్ చేసిన అభివ ృద్ధి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని వారు స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివ ృద్ధి పరుస్తామని పట్టణ ప్రజలకు బిజెపి నాయకులు హామీ ఇచ్చారు. విజ్ఞులైన జమ్మికుంట పట్టణ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివ ృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రమా రెడ్డి, పల్లపు రవి, కొమ్ము అశోక్, నసీరుద్దీన్, పోడేటి అనిల్, ఇటుకల సరూప, గర్రెపల్లి నిరుపా రాణి, మోతె స్వామి, కేశ స్వరూప, పత్తి జనార్దన్ రెడ్డి, సట్ల సునీల్, బైరి సత్యం, గండికోట సమ్మయ్య, బల్సుకురి రాజేష్, ఊడుగుల మహేందర్,శనిగరపు రవి,గుర్రం పరుశురాం గట్టు రాకేష్ కడెం సతీష్ అహ్మద్ పాషా పుల్లూరు ప్రశాంత్ పసునూటి శివ లల్లూ కొండపర్తి ప్రవీణ్ ముకుంద సుధాకర్ యాంసాని సమ్మయ్య ఎర్ర వెంకటేష్ రావుల మైపాల్ అప్పల రవీందర్ పోలు వెంకటేష్ మంతిని అశోక్ మేడిపల్లి కుమార్ కవంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే సంప్రదించండి

-మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్




కరీంనగర్/జమ్మికుంట/జనవరి 01/అక్షరం న్యూస్ : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో పెట్టామని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందరరేగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. నేటి నుండి ఈ నెల 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనకల్ గ్రామంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- పాల్గొన్న సర్పంచ్ తేలపుట్ట శ్రీదేవి,
- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన
- నాయకులు అడపా అనిల్ చౌదరి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ 1 (అక్షరం న్యూస్)

నూతన సంవత్సరం సందరరేగా తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.. వేడుకల్లో నూతనకల్ గ్రామం

సర్పంచ్ తేలపుట్టు శ్రీదేవి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి, వైస్ సర్పంచ్ వార్డ్ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందరరేగా నూతన సంవత్సర కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.అనంతరం జిల్లా యువజన నాయకులు అనిల్ చౌదరి మాట్లాడుతూ క్రీస్తు బోధనలో ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్ని మతాల సారాంశం ప్రేమను పెంచడం శాంతిని రక్షించుకోవడమే అన్నారు.మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలుతెలుపుతాయన్నారుచర్చిలోనే క్రైస్తవులకు ప్రజలకు పెద్దలకు నూతన సంవత్సర శుభాకాంక్షలుఅడపాఅనీల్ చౌదరి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రేమ విందులో పాల్గొన్నారు.

## 'అరైవ్అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

**రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




పెద్దపల్లి ప్రతినిధి జనవరి 1 అక్షరం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా,రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్%--%అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను ద ృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.'అరైవ్అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు,యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతోపాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,అతివేగం,సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం,మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం,రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులు.**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు దర్శించుకున్నారు.ఈ సందరరేగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ..రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా, సంతోషంగా, ఆర్థికంగా బలంగా అభివ ృద్ధి చెందాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివ ృద్ధి చెందాలని, తెలంగాణ రైజింగ్ లక్ష్యాలతో రాష్ట్రం మరింత ప్రగతిపథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు.

మౌంట్ ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో లో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు..

## గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష?,

- ఉప సర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి లను సన్మానించిన సంఘ విశ్వాసులు...



- పెద్ద ఎత్తున పాల్గొన్న విశ్వాసులు...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి 1 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని కిష్టాపురం గ్రామంలో మౌంట్ ఇండిపెండెంట్ చర్చినందు నూతన సంవత్సర ఆరాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆరాధనలో భాగంగా గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరక ృష?, ఉప సర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి లను స్థానిక పాస్టర్ దేవసహాయం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూకూడా సుఖ సంతోషాలతో దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలి అంటూ తెలియజేశారు. ఈ వేడుకలలో గ్రామ నాయకులు, సంఘ విశ్వాసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 01/అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్, వోడతల ప్రణవ్ బాబులను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా దేశిని కోటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, హుజురాబాద్ నియోజకవర్గం లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రణబ్ బాబు నాయకత్వంలో రాబోయే స్థానిక మున్సిపాలిటీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, మొలుగూరి సదయ్య, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్, పాతకాల అనిల్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలోఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 1 (అక్షరం న్యూస్)

భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, హెూంగార్డ్, ప్రజలందరికీపోలీస్ కమిషనర్ సునీల్ దత్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. .శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి క ృషి ఫలితమే నేడు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకుంటానమని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %ఆ% ఆర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీలు, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్, పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609